

సమిష్టిగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలోని ప్రతి ప్రభుత్వశాఖలో రాబోయే ఐదేళ్లలో 15శాతం వృద్ధిరేటు సాధించడానికి అధికారులందరూ ప్రత్యేక కార్యాచరణతో సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వికసిత్ ఆంధ్ర 2047 ప్లాన్ అమలుపై జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన వికసిత్ ఆంధ్రా 2047 సాధనే లక్ష్యంగా అన్నిరంగాల్లో అభివద్ధి సాధించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు అనుబంధ రంగాలు, సేవారంగాల్లో వద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు తయారుచేయాలన్నారు. వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా సెప్టెంబరు 10 నుంచి 14వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, 10 నుంచి 15వ తేదీ వరకు ప్రజలకు వికసిత్ ఆంధ్ర 2047 కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు

జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్

కార్మిక ఐక్య ఉద్యమాలు నిర్మించాలి

◆దేశానికి ప్రయివేటీకరణ పెనుప్రమాదం
◆సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హేమలత
◆నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కార్మిక ఐక్యఉద్యమాల నిర్మాణంలో సిఐటియు ముందువరుసలో ఉంటుందని సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత అన్నారు. మూడ్రోజులు నెల్లూరు నగరంలో జరుగనున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా నెల్లూరు నగరంలోని ఎబిఎం కాంపౌండ్ నుంచి నర్తకి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నర్తకి సెంటర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ . దేశంలో పారిశ్రామికవేత్తలు మరింత బలపడిన ఆర్థిక వ్యవస్థను తయారు చేసుకుంటున్నారని తెలిపారు. బిజెపి అధికారంలోకి రాకముందు అదాని ప్రపంచ కుబేరుల్లో ఆరువందల వ్యక్తి అని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే రెండో కుబేరుడుగా అవతరించారన్నారు. దేశానికి ఉపయోగపడాల్సిన సంపదను అదాని, అంబానీలు కొల్లగొడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని ఎర్రకోట నుంచి ఉపన్యాసం చేశారన్నారు. కార్మికులకు ఏమి చేస్తారో ఒక్కమాట చెప్పలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2014 ఏ విధానాలు అమలు చేస్తున్నామో అవే కొనసాగిస్తామని చెప్పారన్నారు. కార్మిక చట్టాలను మార్పు చేసి, దేశంలో నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. కార్మికులకు సంఘాలు పెట్టుకునే అవకాశాలు లేవని, ఇప్పటి వరకు కార్మికులు సంఘటితంగా పోరాటం చేయడం ద్వారా కొంత న్యాయం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం 2019 అధికారంలోకి వచ్చాక నాలుగు లేబర్ కోడ్ పాస్ చేసినా కార్మికుల పోరాటం కారణంగా అమలు చేయలేకపోయిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక లేబర్ కోడ్‌లు అమలు చేస్తామని చెప్పారన్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. దేశంలోని అనేక పోర్టులు అదానికి అందించిందని, ఇవే కాకుండా అన్ని రంగాల్లో ప్రయివేటీకరణ చేయడానికి చూస్తున్నారన్నారు. రోడ్లు, టెలికమ్యూనికేషన్, రైల్వే , పోర్టు, విద్యుత్ ప్రజలకు అవసరమైన అన్నిరంగాలని ప్రయివేటీకరణ చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, అనేక రాష్ట్రాల్లో వ్యతిరేకత రావడం చూశామన్నారు. ప్రయివేటీకరణ కేవలం కార్మికులకు కష్టం కలిగించేదే కాదని, దేశ ఖజానికి , అన్ని వనరులకు దెబ్బ అన్నారు. బొగ్గు గనులు అదానికి అప్పగించారన్నారు. ఆరోగ్యం, విద్య కల్పించలేక, ప్రయివేటు, కార్పొరేట్ విద్యా విధానం తీసుకొచ్చారన్నారు. వైద్య రంగంలోనూ కార్పొరేట్ పాత్ర పెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర జరుగుతుందన్నారు. మతం పేరుపై ప్రజలను చీల్చడానికి చూస్తుందన్నారు. టిడిపి, జెడియు మతోన్మాద పార్టీలు కాదని అందరూ భావించారని, అనేక రాష్ట్రాల్లో ముస్లిం, క్రిస్టియన్, ఇతర మతాలపై దాడులు జరుగుతున్నా ఒక్కరు మాట్లాడడం లేదన్నారు. మత మార్పిడికోసం బిజెపి రాష్ట్రాల్లో పనిచేస్తున్నారన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని గంగాజలం ప్రవహించే ప్రాంతాల్లోని షాపులు ఎవరు నడుపుతున్నారో, బోర్డులు పెట్టాలని ఆదేశం జారీ చేసిందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం నిలిపిందన్నారు. అంగన్‌వాడీ, ఆశాలు, ఇతర వర్కర్లను ప్రభుత్వం ఎందుకు ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు వారికి రావాల్సిన సంక్షేమ సౌకర్యాలు రావడం లేదన్నారు. బీడి వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులకు ఏ సంక్షేమమూ అమలు చేయడం లేదన్నారు. ఈ కారణాలు కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగానే అమలు జరగడం లేదన్నారు. ఓట్లు కోసమే రాజకీయపార్టీలు ప్రజలు, కార్మికులను వాడుకుంటున్నాయన్నారు. ప్రజా ఉద్యమాలు, రైతు చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని గుర్తు చేశారు. బిజెపి రైతుచట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందన్నారు. కార్పొరేట్ , ప్రయివేటు వ్యక్తులకు కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నారని, , కార్మికులు, పేదలు, రైతులను పట్టించుకోవడం లేదన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు కార్పొరేట్ వ్యక్తులు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను భర్తీ చేసుకుండా కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమన్నారు. కార్మికులను ఐక్యం చేసి, సిఐటియు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. సిఐటియు జాతీయ కౌన్సిల్ ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చిందన్నారు. కౌన్సిల్ సమావేశంలో రానున్న ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో జరుగుతోన్న రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం, బహిరంగ సభ ఏర్పాటు చేసి, సిఐటియు విధానాలను ప్రజలకు తెలియజేయడానికి కృషి చేశారన్నారు. నెల్లూరు సభ నుంచే సిఐటియు ఉద్యమ రూపకల్పన చేయనున్నారు. ప్రభుత్వ విధానాల వలితంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు కె. ధనలక్ష్మి, సుబ్రహ్మణ్యం, ఉమామహేశ్వరరావు, ముజఫర్ అహ్మద్, మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్ నాయకులు అన్నపూర్ణమ్మ, రెహానాబేగం , నాగేశ్వరరావు, కిన్నెర కుమార్, ఎ.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

- రూ.15లకే మూడు పూటలా
నాణ్యమైన భోజనం
ప్రారంభించిన మంత్రి నారాయణ

అన్న క్యాంటీన్‌లో మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు కూడా అన్నం లేకుండా పస్తులు ఉండకూడదని, వారి ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శుక్రవారం నగరంలోని చేపల మార్కెట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకి స్వయంగా మంత్రి నారాయణ టిఫిన్ వడ్డించి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. నారాయణ సార్ చాలా బాగుంది సార్...అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మధ్యాహ్నం సిఎం నారా చంద్రబాబునాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారన్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లను మంత్రులు, ఎంపిలు, ప్రజా ప్రతినిధులు సిఎం ఆదేశాల మేరకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2014 -19 తమ ప్రభుత్వంలో 203 క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేయడమే కాకుండా 183 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ. 5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తమ పార్టీ నాయకుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, , తదితరులు పాల్గొన్నారు.

నేడు నెల్లూరుకు ఉప రాష్ట్రపతి రాక
నగరం చేరుకున్న గవర్నర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు.వెంకటాచలంలోని స్వర్ణభారతి ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నేటి ఉదయం 8:35 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో 9:50గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి బయల్దేరి 10:30గంటలకు నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారన్నారు. అక్కడనుంచి రోడ్డు మార్గానా 10:50గంటల కు వెంకటాచలంలోని అక్షర విద్యాలయానికి చేరుకుని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్ లలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1:00 కు తిరిగి స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంటారు. 1:20గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ లో రేణిగుంట విమానాశ్రయం వెళతారు. కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం విజయవాడ నుంచి రైలులో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వచ్చారు. ఆయనకు కలెక్టర్ ఒ. అనంద్, ఎస్‌పి కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ కృష్ణతేజ, తదితర అధికారులు స్వాగతం పలికారు.

కందుకూరులో అన్న క్యాంటీన్ పునఃప్రారంభం
ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరులో అన్న క్యాంటీన్‌ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా క్యాంటీన్ సమీపంలోని రావిచెట్టుకు పూజలు చేయడం, కీర్తిశేషులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నూతన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కలిసి పేదలకు స్వయంగా పదార్థాలు వడ్డించడమే కాక తాము కూడా రుచి చూశారు. ప్రారంభోత్సవం రోజున మూడుపూటలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని తెలియజేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం 5 రూపాయలతో మూడుపూటలా పేదవాడి కడుపు నింపాలన్న చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదన్నారు. .గత టిడిపి ప్రభుత్వ హయాంలో కందుకూరులో ప్రతిపూట 500 మందికి పైగా పేదలు కడుపునిండా భోంచేసేవారని, ఇప్పుడు కూడా అదే రుచి, శుచితో క్యాంటీన్ నిర్వహణ ఉంటుందని హామీ ఇచ్చారు. ఇకనుంచి తాను స్వయంగా క్యాంటీన్ పై పర్యవేక్షణ చేస్తానని తెలిపారు.గుణ్ణంకట్ట, పోస్టాఫీస్ ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు కోరగా అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అన్న క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

అన్నక్యాంటీన్ కు దాతల విరాళాలు

ఎమ్మెల్యే పిలుపుతో, మొదటిరోజే పలువురు దాతలు అన్నక్యాంటీన్ల నిర్వహణకు విరాళాల రూపంలో 2,29,635 రూపాయలు అందించారు.కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, సూర్యబార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ యజమాని తానికొండ ప్రవీణ్ 50 వేలు, సత్యసాయి జువెలరీస్ యజమాని కాకుమాని ప్రవీణ్ 25 వేలు, లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజవరపు మాలకొండయ్య 25,116 రూపాయలు, తదితరులు విరివిగా విరాళాలు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు మాదాల లక్ష్మీనరసింహం వేముల గోపాలరావు, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, అన్ని వార్డుల అధ్యక్షులు వివిధ కమిటీల్లో సభ్యులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న పిడికిటి వెంకటేశ్వర్లు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి
ఉన్నత శిఖరాలు అందుకోవాలి

ప్రజాశక్తి-లింగసముద్రం:ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లింగసముద్రం మండలం, పెద్ద పవని ఉన్నత పాఠశాల హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు చెన్ను యానాదయ్య, కూరపాటి ఉమాపతి రెడ్డి,గొర్రెపాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.చెన్ను యానా దయ్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలు అందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాంటి పోరాట పటిమతో విద్యార్థులు మెలగాలని సేవాదృక్పథం అలవర్చుకోవాలని కోరారు. పాఠశాలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు రూ.10వేలు, రూ.వేలు, రూ.3వేలు చెన్ను యానాదయ్య అందజేశారు. గొర్రెపాటి సాంబయ్య ప్రథమ బహుమతి రూ.5116, ద్వితీయ బహుమతి రూ.3116లు, తృతీయ బహుమతి రూ.2116లు విద్యార్థులకు అందజేశారు.

కోవూరు రైల్వే స్టేషన్ ఫోన్ మూగనోము
మెమో రైలు కోసం ప్రయాణికుల ఎదురు చూపులు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు రైల్వే స్టేషన్ వారు ఇచ్చిన ఫోన్ నెంబరు పనిచేయడంలేదు. దీంతో మెమో రైలు కోసం ప్రయాణికులు ఎదురుచూపులు తప్ప ప్రయోజనం లేదు. సంబంధిత అధికారిని అడిగితే యాప్ డౌన్‌లోడ్ చేసుకొని చూసుకోవాలని చెబుతున్నారు. అసలు ఫోనే పనిచేయడంలేదు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో బిట్రగుంట నుంచి చెన్నయ్‌కు మెమో రైలు వెళుతుండేది. కొద్ది రోజుల క్రితం మరమ్మతుల నేపథ్యంలో ఈ రైళ్లను ఆపు చేయడం జరిగింది. మరలా వాటిని పునరుద్ధరించారు. రైలు సమాచారం తెలిపే డిజిటల్ డిస్‌ప్లేను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఫోన్ సక్రమంగా పనిచేస్తే సమస్య పరిష్కారమేయ్య అవకాశం ఉందని ప్రయాణికులు అంటున్నారు. ఏదేమైనా సంబంధిత అధికారులు గతంలో మెమో రైలు కోవూరుకు ఎలా వస్తుందో అదే విధంగా రావాలని, రైలు సమాచారం తెలిపే డిజిటల్ డిస్‌ప్లేను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సమిష్టిగా నగరాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగరాభివృద్ధికి నగర పాలక సంస్థలోని అన్ని విభాగాలు సమన్వయంగా కృషి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా ఆయనకు వివరించారు. పారిశుధ్య విభాగంలోని అధికారులు, సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణలోని వివిధ అంశాలలో మెరుగైన సేవలు కల్పించేందుకు అవసరమైన చర్యలను విభాగంతో చర్చించారు. నగర వ్యాప్తంగా వంద శాతం పారిశుధ్య నిర్వహణ జరిపేందుకు, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన నూతన వాహనాలు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, భవన యజమానులకు వివరించడంలో సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పూర్తి బాధ్యతలు వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఒ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులకు జీతాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ 104 సంచార వైద్య సిబ్బంది యూనియన్ నెల్లూరు జిల్లా ఆగస్టు 14 తేదీన 104 మేనేజర్ వెంకటరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో 104 సేవలను విస్తతం చేసే భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక 104 వాహనం ఉండాలన్నారు. అందుకోసం అరబిందో కమ్యూనిటీ మెడికల్ సర్వీసెస్ అనుబంధ సంస్థను తీసుకొచ్చారు. ఈ సంస్థ ద్వారా అదనంగా 7 వాహనాలను, 12 మంది ఉద్యోగులను (డ్రైవరు, డేటా ఎంట్రీ ఆపరేటర్) నియమించారు. గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగంలో నియమితమై ఇన్నిరోజులైన ఇప్పటివరకు ఉద్యోగ నియమిత పత్రాలను, గుర్తింపు కార్డులను పొందలేదన్నారు. ప్రతి నెలా ఉద్యోగుల ఖాతాలో పిఎఫ్ జమ కావడం లేదన్నారు. ఉద్యోగుల జీతాలు, ఇతర సమస్యలను తరితగతిన పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బల్లి జయరాం(జయింటు సెక్రటరీ), సుల్తాన్(డివిజన్ లీడర్), పెంచలయ్య (వర్కింగ్ ప్రెసిడెంట్), లక్ష్మణ్ సభ్యులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

నిందితులను శిక్షించాలని నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూర

ు:ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన పైశాచిక అత్యాచార హత్యకు నిరసనగా నారాయణ వైద్య విద్యాసంస్థలలోని వైద్యులు, వైద్య విద్యార్థులు నారాయణ మెడికల్ కళాశాల నుంచి వడ్డిపాళెం వరకు ఫ్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ సుమారు 1000 మందికి పైగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కోల్కత్తాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజిలో డ్యూటీలో ఉన్న ఒక ట్రైనీ డాక్టరును అత్యంత పైశాచికంగా అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. ఆ ఘటనపై నిరసన తెలిపేందుకు వచ్చిన డాక్టర్ల పై దుండగులుతో దాడి చేయించడం దారుణమన్నారు. రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలందించే డాక్టర్ల పై ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వం పై ఉందని, ఘటన జరిగిన ప్రదేశంలోని సాక్ష్యాలను సైతం రూపుమాపే ప్రయత్నం సమంజసం కాదని, ఇంతవరకూ దోషులను గుర్తించకపోవడం వలన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పై ప్రజాస్వామ్యం పై నమ్మకం కోల్పోయేలా ఉందన్నారు.

కృత్రిమ అవయవ పరికరాలు అమరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

ఆపన్నులకు కృత్రిమ పరకాలను అందించటం ఓ ఉదాత్తమైన కార్యక్రమమని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. స్వర్ణభారత్ ట్రస్ట్ వెంకటాచలం, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ కృత్రిమ అవయవాల అమరిక శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వీల్ చైర్లు, వాకర్లు, క్రచెస్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపా వెంకట్, ట్రస్టీ శ్రీ అట్లూరి అశోక్, భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయసమితి కార్యదర్శి శ్రీ ఇంద్రకుమార్ జైన్, శ్రీ ప్రదీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు. వెంకయ్యానాయుడు మాట్లాడుతూ మన నైపుణ్యంలో కొంత భాగాన్ని కూడా సమాజం కోసం ప్రతి ఒక్కరూ కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఏదొక రూపంలో సమాజసేవను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితోనే యువత సాధికారతతో పాటు, నవభారత నిర్మాణం త్వరితగతిన సాకారం అవుతుందన్న ఆయన, ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై నైపుణ్యాభివృద్ధి ఓ ప్రజాఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసర ఉందని ఆకాంక్షించారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, చిన్నతనం నుంచి తనకు దీపమ్మ తెలుసని, ఇంత మంచి కార్యక్రమాలతో స్వర్ణభారత్ ట్రస్ట్ ని ఆదర్శంగా నిలుపుతున్న ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అరుదైన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవటంతో పాటు, తమకు తెలిసిన వారికి కూడా సమాచారం ఇచ్చి, అందరూ వినియోగించుకునేలా చూడాలని పేర్కొన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్, భగవాన్ మహవీర్ వికలాంగ సహాయ సమితి నిర్వహణ బృందానికి అభినందనలు తెలియజేశారు.

విఒఎల తొలగింపు అక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలో వెలుగు విఒఎలకు ముందస్తు నోటీసులు ఏమీ అందజేయకుండా టిడిపి ప్రభుత్వం తొలగింపు చర్యలకు పాల్పడటం అక్రమం అని ఏపి వెలుగు విఒఎల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగు విఒఏలపై గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగా టిడిపి ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు.విఒఏలను ఆగిపోవాలని ఏపిఎంలు చెప్పడం దారుణమన్నారు. విఒఏలను తొలగించాలంటూ ముందు సంఘబంధంలో తీర్మానం చేయాల్సిఉండగా అందుకు విరుద్ధంగా మండల పరిధిలోని టిడిపికి చెందిన నాయకుల వత్తిళ్లకు లోబడి ఏపిఎంలు విఒఏలను తొలగించడం దుర్మార్గమన్నారు. గడిచిన 25 ఏళ్ళుగా పనిచేస్తున్న విఒఏలను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి తమ పార్టీకి చెందిన కార్యకర్తలను విఒఏలుగా పెట్టుకుంటామంటూ రాజకీయ వేదింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మండల స్థాయిలో ఉన్న నాయకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. విఒఏలపై రాజకీయ వేదింపులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కనీస వేతనం అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ , సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విఒఏలపై రాజకీయ వేదింపులను అడ్డుకోని పక్షంలో గత ప్రభుత్వానికి ఏ విధమైన పరిస్థితి ఏర్పడిందో అదే పరిస్థితి టిడిపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి వెలుగు విఒఏల జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, పొదలకూరు కన్వీనర్ కౌసల్య, అనంతసాగరం నుంచి లక్ష్మి, అల్లూరు నుంచి మాదవి, అన్నపూర్ణ, శాంతకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధనలక్ష్మీ

అన్న క్యాంటీన్‌కు రూ.20,116 విరాళం

ప్రజాశక్తి- లింగసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించింది అందులో భాగంగానే శుక్రవారం కందుకూరు నియోజకవర్గంలో అన్న క్యాంటీన్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో నిర్వహణకు పలువురు విరాళాలు ప్రకటించారు. అందులో భాగంగా లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారపు మాలకొండయ్య 20116 చెక్కును శాసనసభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాలకొండయ్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు

సచివాలయానికి వాటర్ కూలర్ వితరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని నరు కూరు గ్రామ సచివాలయానికి అదే గ్రామానికి చెందిన ఏటూరు రవి శుక్ర వారం వాటర్ కూలర్ అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పు రస్కరించుకొని తన తండ్రి ఏటూరు. రమణయ్య, సోదరుడు ఏటూరు. గోపిల జ్ఞాపకార్థంగా వాటర్ కూలర్ ను రవి బహూకరించారు. గ్రామ స ర్పంచ్ అన్నం. శారద స్విచ్ ఆన్ చేసి వాటర్ కూలర్ కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొణతం. రఘుబాబు, మాజీ ఎంపీటీసీ పాకం. వెంకయ్య, అన్నం. శ్రీని వాసులు, గ్రామ పెద్దలు నాసిన. శ్రీని వాసులు, గ్రామ టీడీపి అధ్యక్షులు ఆరికాటి. వెంకటేశ్వర్లు, గ్రామ కార్య దర్శి అజీజ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి

ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, నీడ అందించాలనే మాజీ సిఎం ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు పున:ప్రతిష్ట చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లను పున:ప్రారంభించామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 48వ డివిజన్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఒ. ఆనంద్ తో కలసి మంత్రి పున: ప్రారంభించారు. అనంతరం అక్కడే మంత్రి, కలెక్టర్ అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి మూడు పూటలా పట్టెడన్నంతో కడుపు నింపాలనే ఆలోచనతో అన్న క్యాంటీన్‌లను పున: ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్‌లను ప్రారంభించామని, సెప్టెంబర్ 1 నాటికి మిగిలిన వాటిని పూర్తి చేసి మొత్తం 203 అన్న క్యాంటీన్‌లను శాశ్వతంగా కొనసాగిస్తామన్నారు. టిడిపి వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్‌టిఆర్ ఆశయ సాధనను పునఃప్రతిష్ట చేస్తూ ఎన్ డి ఎ ప్రభుత్వం కొలువుదీరిన మొదటి రోజు చేసిన ఐదు సంతకాలలో భాగంగా అన్న క్యాంటీన్‌లను ప్రారంభించామన్నారు. నగరంలో 7 అన్న క్యాంటీన్లు, జిల్లాలోని మరో మూడింటితో కలిపి మొత్తం 10 అన్న క్యాంటీన్ కేంద్రాలు సహచర మంత్రులు, పార్లమెంటు సభ్యులు శాసన సభ్యుల

అన్న క్యాంటీన్‌లో భోజనం తీసుకుంటున్న మంత్రి ఆనం, కలెక్టర్ ఆనంద్

ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్న క్యాంటీన్లను పేద వర్గాలు, కార్మికులకు మూడు పూటలా కేవలం రూ.15లకే కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హరే కృష్ణ చారిటబుల్ సంస్థ, అక్షయ పాత్రతో కలసి మంచి రుచికరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామన్నారు. ప్రతిరోజు 300 నుండి 500 మందికి ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేశామన్నారు. వివిధ కేంద్రాల్లో కొన్ని రోజులపాటు రోజువారి ఆహారం తీసుకునే వారి సంఖ్యను పరిశీలించి, తదనుగుణంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో ఒకటైన అన్న క్యాంటీన్‌లను జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. రుచికి, శుచికి ప్రాధాన్యతనిస్తూ మంచి పౌష్టిక ఆహారాన్ని పేదలకు అందిస్తామన్నారు. పండుగ వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రయ్య, అశేష ప్రజలు పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళులు



ప్రజాశక్తి-కావలి : స్వాతంత్ర్య సమర యోధుడు త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న వర్థంతి ఆదర్శ ప్రాయుడని కావలి ఎంపిడిఒ శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం కావలి ట్రంకురోడ్డులోని ఆయన జయంతి సందర్భంగా లోకసత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అతిథి కావలి ఎంపిడిఒ ఎస్.శ్రీధర్ బాబు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత దేశప్రగతి తోడ్పడాలని కోరారు. లోకసత్తా ఉద్యమ సంస్థ వ్యవస్థాపక సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గౌతులచ్చన్న శ్రీకాకుళంలో జన్మించి, శాసనసభ్యులుగా ప్రతిపక్ష నాయకుడిగా రైతుల పక్షాన, దళితుల సామాజిక న్యాయం అందాలని జీవితాంతం కృషి చేసి ప్రజాప్రతినిధులకు, రాజకీయ వ్యవస్థకు వన్నెతెచ్చిన ఆదర్శ పురుషుడని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బారావు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సర్దార్ బిరుదాంకితుడైన గౌతులచ్చన్న గౌడ్ 115వ జయంతి కార్యక్రమం శుక్రవారం కావలి గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, బండ్ల తిరుపతి గౌడ్, పుప్పాల శీనయ్య గౌడ్, కావలి శ్రీనివాస్ గౌడ్, ఉప్పాల ప్రసాద్ గౌడ్, జంపని వెంకటేశ్వరావు గౌడ్, సందు భరత్ కుమార్ గౌడ్, సురగాని బ్రహ్మయ్య గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరులో ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా గ్రామంలో రిమ్స్ హాస్పిటల్, కడప వారి సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. గ్రామానికి చెందిన యువత ఎంతో ఉత్సాహంగా, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రిమ్స్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడా కనుగొనబడలేదని, రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమన్నారు. గ్రామానికి చెందిన 46 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి పాఠశాల సముదాయ సమావేశాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాల సముదాయ సమావేశాలు 17 నుండి 19 వరకు జరుగుతాయని ఎంఇఒ-1 మస్తాన్ వలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రైమరీ సబ్జెక్టు పాఠశాల సముదాయ సమావేశాలు జరుగునని ఈ సమావేశానికి ప్రతి పాఠశాల నుండి 50శాతం మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

సిఐ గిరిబాబుకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉత్తమ పోలీస్ సేవా అవార్డు అందుకున్న సిఐ వేల్పుల గిరిబాబు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శకునాలపల్లి సర్పంచ్, సర్పంచ్ సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పురస్కార సభలో ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వేల్పుల గిరిబాబుకు పోలీస్ సేవ అవార్డును జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం శుభ పరిణమమన్నారు. అందులో భాగంగా ఆయనను శాలువా, పూలతో సన్మానం చేశామని ఆయన మరెన్నో మంచి కార్యక్రమాలు చేసి, ఉదయగిరి సర్కిల్ ప్రజలకు సేవలు అందించి ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

అక్రమ మద్యం స్వాధీనం

- పోలీసుల అదుపులో నిందితుడు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అక్రమ మద్యం విక్రయలు నిర్వహి స్తున్నారన్న పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి, అక్ర మ మద్యంను స్వాధీనం చేసుకోవడ మే కాకుండా నిందితుడిని అదుపు లోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంత పురం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న సమాచారం పోలీసులకు అందింది. ఈ సమాచారం మేరకు ఎస్ఐ జంపాని కుమార్ సిబ్బంది తో కలిసి గురువారం రాత్రి పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన మర్రి చంద్రశేఖర రావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఎపిక్ రిజర్వు క్లాసిక్ విస్కీ 180 ఎం.ఎల్ - 25బాటిళ్లు, ఇతర రకాల మొత్తం 83 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసు కున్నారు. ఈ మేరకు నిందితుడు చంద్రశేఖర్ రావుపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ మద్యం వ్యాపారం సమాచారం అనంతపురం గ్రామంలో చర్చనీ యాంశంగా మారింది. అక్రమ మద్యంపై కొరడా ఝుళిపించిన ఎస్ఐ జంపాని కుమార్, పోలీసులను గ్రామస్తులు అభి నందించారు.

ఆర్‌డిఒకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర మంత్రి డాక్టర్ పి నారాయణ నుండి స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాన్ని పొందిన కావలి ఆర్‌డిఒ వి కె శీనానాయక్‌ను శుక్రవారం సక్షం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సక్షం జాతీయ స్థాయిలో దివ్యాంగుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సక్షం రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కృష్ణ మోహన్, సక్షం జిల్లా అధ్యక్షులు రంగయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ కె.మాధవరెడ్డి, సభ్యులు జి.తిరుపతి స్వామి, మంగళగిరి వేణుగోపాలరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, బిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

'సేవియర్స్' ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : గత ఏడు సంవత్సరాలుగా కావలి పట్టణం, పరిసర ప్రాంతాలలో వివిధ సామాజిక సేవలు చేస్తున్న "సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేష న్" ఆవిర్భావ దినోత్సవం టీచర్స్ కాలనీ లోని పులిమిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ సేవియర్స్‌లో ఉండే యువత బయట ఉండే యువతకు చాలా తేడా ఉందని ఈ వయసులోనే సమాజ సేవ చేయడం అత్యుత్తమని అలానే సమాజ సేవతో పాటు చదువుని నిర్లక్ష్యం చేయకుండా కెరియర్ మీద కూడా దృష్టి సారించాలన్నారు.

పెన్నానది తీరాన్ని అభివృద్ధి చేస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని పెన్నానది తీరాన్ని అభివృద్ధి చేసి సింహపురి వాసులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో కలసి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి నగరంలోని తిక్కన పార్కు, నెల్లూరు బ్యారేజీ, పినాకిని పార్కు తదితర ప్రాంతాలను పరిశీలించారు. పర్యటనలో మంత్రుల వెంట నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణ మోహన్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు తదితరులున్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో వరలక్ష్మీ వ్రతం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డు నందు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు శ్రీచైతన్య పాఠశాలలో 18న జిల్లా స్థాయి చదరంగం పోటీలు జరుగుతాయని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ పోటీలు ఎపి చెస్ అసోసియేషన్ సహకారంతో పీపుల్ ఆఫ్ చెస్ అధ్వర్యంలో జరపబడుతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వేల రూపాయలు నగదు ప్రోత్సాహకాలు బహుమతులు ఉంటాయన్నారు. వివరాల కోసం ఫోన్ 7082159101 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO 1367 OF 2023

V.Pachappa Reddy ...**Petitioner**

Vs

1.A.Sunil Kumar ...**1st Respondent**
2.United India Insurance, Co, Ltd. ...**2nd Respondent**

TO
A.Sunil Kumar, No.26-13-325, Sai Baba Temple Road, BV Nagar, Nellore, Andhra pradesh- 524004. ... **1st Respondent**

Take notice that the above case is posted to 20.09.2024 at 10.30am before the Hon'ble Vth Judge Of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

MR.L.MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు దారుణం

ప్రజాశక్తి-బిట్రగుంట : ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వారిని తొలగించి, వారి కడుపు కొట్టడం హేయమైన చర్యని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరథం పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండలంలో జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా మొత్తం 17 మంది పనిచేస్తుండగా వారిలో 13 మందిని బలవంతంగా రాజీనామాలు చేయించారని తెలిపారు. మండలంలో ఉపాధి పనులు లేక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని ప్రభుత్వం అకారణంగా తొలగించడం సరికాదన్నారు. వారిపై ఆధారపడి ఉన్న కుటుంబాలు రోడ్డున పడతాయని, ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాలకు రక్షణ కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని మాట చెప్పి ఉన్న ఉద్యోగులను తొలగించడం సరికాదన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

రోజురోజుకు మహిళ వైద్యులపై రక్షణ కరువవుతుందని పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా ఆర్.జి.కర్. మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని గండిపాలెం ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన, పిహెచ్‌సి సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మండల కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకల్పన మాట్లాడుతూ ప్రజారోగ్య విషయంలో నిత్యం శ్రమించే వైద్యులకు రక్షణ లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరుత్వం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ శివకుమారి, ఆరోగ్య బోధకులు కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కలకత్తాలోని ఆర్‌జికెఆర్ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూష ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలసి నల్ల బ్యాడ్జీలు ధరించి తమ విధులను నిర్వహించారు. ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం శ్రమించే వైద్యులకు రక్షణ లేకపోకపోవడం బాధాకరమని, వెంటనే నిందితులను శిక్షించాలని కోరారు.

మహిళా సాధికారతకు ఉద్యమించాలి

ప్రజాశక్తి-కావలి : మారుతున్న సామాజిక పరిస్థితులలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించి మహిళా సాధికారత కోసం కృషి చేయడం అభినందనీయమని హైదరాబాద్‌కు చెందిన మహిళా జర్నలిస్టు, కావలి మాజీ కావలి మండలాధ్యక్షురాలు వాకా మంజులా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 39వ వార్డులో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను సందర్శించి, నిర్వాహకురాలు పొన్నగంటి మాధవిని అభినందించారు. గత 5సంవత్సరాలుగా ఎంతోమంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక పలు సంస్థల, దాతల సౌజన్యంతో శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు కూడా అందజేయడం విశేషమన్నారు. పెద్ద వాకా కోటారెడ్డి స్మారకంగా ఒక కుట్టుమిషన్ అందజేస్తున్నట్లు ప్రకటించారు. మంజులను శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, కమల్ కుమార్, వెంకట్రావు, హమీదా, ధనలక్ష్మి పాల్గొన్నారు. మాధవి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.

ఉత్సవానికి డాక్టర్ ప్రణీత్ విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు అరుంధతీయవాడలో వెలసిన శ్రీ మాతమ్మ తిరునాళ్ల ఉత్సవాల నిర్వహణకు డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఎస్ వి ప్రజావైద్యశాల ఎమ్‌డి డాక్టర్ ప్రణీత్ రూ.10వేలు విరాళాన్ని అందజేశారు. ఉత్సవాలను ఘనంగా జరపాలని నిర్వాహకులను డాక్టర్ ప్రణీత్ కోరారు. ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, నిర్వాహకులు ప్రవీణ్, శ్రీహరి, తోడేటి బుల్లోడు, ప్రసాద్, కిషోర్, రాంకీలు ఉన్నారు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 217 / 2022

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
కందుకూరు బ్రాంచ్ తరపున, **చీఫ్ మేనేజరు,**
కందుకూరు - వాది

Vs

ఏసుపోగు ఆనందరావు - ప్రతివాది

దావాసమను

టు,
ఏసుపోగు ఆనందరావు, తండ్రి **దేవయ్య,** హిందూ, వయస్సు 49 సం॥లు, ఇంటి నెం.18-3-6, పడమర యాదవపాలెం, కందుకూరు పట్టణం మరియు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన **దావా నెం.217/2022** నందు మీయొక్క దావా సమను నిమిత్తం **తే27-08-2024ది నకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే27-08-2024ది** వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 27-08-2024

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 17-08-2024 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 81 / 2023

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
కందుకూరు బ్రాంచ్ తరపున, **చీఫ్ మేనేజరు,**
కందుకూరు - వాది

Vs

కసుకుర్తి గౌతమ్ చందర్ - ప్రతివాది

దావాసమను

టు,
కసుకుర్తి గౌతమ్ చందర్, తండ్రి **మాల్యాద్రి,** హిందూ, వయస్సు 31 సం॥లు, ప్రైవేటు ఉద్యోగి, ఇంటి నెం. 7-2-21, శ్రీనగర్ కాలనీ, కందుకూరు పట్టణం మరియు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారంనకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన **దావా నెం.81/2023** నందు మీయొక్క దావా సమను నిమిత్తం **తే20-08-2024ది నకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే20-08-2024ది** వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 20-08-2024

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జునరావు**
తేది: 16-08-2024 బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

సిడిపిఒగా లావణ్య బాధ్యతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఐసిడిఎస్ సిడిపిఒగా పచ్చవ లావణ్య తిరిగి వీధుల్లోకి చేరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల దృష్ట్యా మే 16 నుంచి సెలవుల్లోకి వెళ్లానన్నారు. తిరిగి ఆగస్టు 14తో సెలవులు పూర్తి కావడంతో శుక్రవారం విధుల్లోకి చేరినట్లు ఆమె తెలిపారు. సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించి ప్రభుత్వ నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

ఆత్మకూరు నుంచి తిరుపతికి నూతన బస్ సర్వీస్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఆర్‌టిసి డిపో నుండి తిరుపతికి కొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఏర్పాటు చేసినట్లు డిఎం కరిముస్నీస్సా తెలిపారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి ఆత్మకూరు నుండి బయల్దేరి సంగం, పొదలకూరు, రాపూరు, వెంకటగిరి మీదుగా 11.30 గంటలకు తిరుపతికి చేరుకుంటుందని, మళ్లీ అక్కడి నుండి 12.15 గంటలకు బయల్దేరి సాయంత్రం 4.45 గంటలకు ఆత్మకూరుకు చేరుకుంటుందన్నారు. ప్రయాణీకులు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి -కావలి

ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పేదలతో కలిసి శుక్రవారం ఉదయం ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్‌ను పున:ప్రారంభిస్తున్నందుకు రైతు బిడ్డగా సంతోషిస్తున్నానన్నారు. రైతు బాగుండా లని, ప్రతిపేదకు తిండి, నీడ, బట్ట కచ్చితంగా ఉండాలన్న నినాదంతో ఎన్‌టిఆర్, టిడిపిని స్థాపిస్తే, వారిపేరిట సిఎం చంద్రబాబు గతంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. గత వైసిపి సర్కార్ రాజకీయ కక్షతో వాటిని మూసేసి పేదల నోటికాడ అన్నం లాగేసి ఘోరమైన పాపం చేసిందన్నారు. ఇటీవల ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి తమ సిఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తుండగా, కావలిలో తన చేతుల మీదుగా ప్రారంభం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు మూడు పూటలా 750 మందికి పైగా పేదలకు షడ్రుచులతో కేవలం ఐదు రూపాయలకే భోజనం అందించడం లక్ష్యమన్నారు. జన్మ దినోత్సవాలు, వివాహ మహోత్సవాలు, తల్లిదండ్రులు, జ్ఞాపకార్థం

అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

తదితర కార్యక్రమాలకు అనవసర దుబారా చేసే బదులు అన్న క్యాంటీన్‌కు రూ.11500 చెల్లిస్తే ఒక రోజంతా మూడు పూటలా సంబంధిత కుటుంబ సభ్యుల పేరిట పూర్తి ఉచితంగా భోజనం అందించబడుతుందని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. క్యాంటీన్ ప్రారంభం రోజునే లక్ష రూపాయల విరాళం అందించిన అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను అభినందిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో పరిస్థితిని బట్టి రెండో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సందర్భంగా అయన టిఫిన్ స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని రైతుసేవా కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన వివిధ పరికరాలు, కియోస్క్, కంప్యూటర్ టీవీ పని చేస్తున్నాయ లేదా అని మండలం వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ తనిఖీ చేశారు. అనంతరం పని చేయని వాటిని రిపేర్ చేయించ డానికి జిల్లా అధికారులకు తెలిపి వాడుకలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో రైతులు వరి పొలాల్లో నార్లు పోసుకున్న రైతుల వద్దకు వెళ్లి వరి నారు నాటుకునే సమయంలో కొసలను తుంచి నాటాలని, అలాగే నాటు సమయంలో కాలిబాటలు ఏర్పాటు చేయటం, గట్లపై ఉన్న కలుపు లేదా వివిధ గడ్డి జాతి మొక్కలను తీసివేసి గట్లను శుభ్రపరచుకోవాలని వాటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా రైతులు వేసే

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ఆంజనేయులునాయక్

పంటపై అవగాహనతో పంటలు వేసుకుంటే అధిక దిగుబడును ఆశించి అధిక లాభాలు పొందవచ్చన్నారు. రైతులు వేసే ప్రతి పంటపై పర్యవేక్షణపై తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎటువంటి సందేహాలు ఉన్న దగ్గరలో ఉన్న వ్యవసాయ సిబ్బందికి తెలియచెప్పి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ నివాసులు **ఆలపాటి వాణి కృష్ణ, భర్త రాధాకృష్ణ** కు చెందిన ఇంటి స్థలం **డాక్యుమెంటు నెం:926/1984** అదేవిధంగా **ఆలపాటి భార్గవి,** తండ్రి **రాధాకృష్ణ**కు చెందిన **927/1984 నెంబర్లు** గల ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. కందుకూరు కోటారెడ్డి నగర్ నుండి బస్టాండ్‌కు ఆటోలో వెళ్తుండగా ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
ఆలపాటి రాధాకృష్ణ,
శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్ నెం: **99370 82709**

In The Court of the III Addl. District Judge : Nellore.
E.P. No. 64 / 2023
Arbitration Case No. 2/2022

M/s. Shriram City Union Finance Ltd., Branch Office at Nellore-2. Rep.by its GPA. Sri **A.Ramana Reddy** - Award-Holder

Vs

1. Mallavarupu Venu Gopal
2. M.Padmavathi
3. M.Prasad - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే23-08-2024దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District,Nellore Registration District, Kovur Sub-Registration District Kovur Mandal, Padugupadu Grama Panchayati, Padugupadu Village, Sy.No. 241/1,242/1,Ward No.1, Inamadugu Road, near to D.No.1-470, Out of 33.25 Ankanams and in it Northern Side 16.25 ankanams of vacant land bounded on: (This site Comprision Survey No.242/1C) **East :** Road, **West :** Land of M.Prasad, **North :** Land of Giddaluru Lakshmi Kanthamma, **South :** Property of M.Prasad, Within this 16.25 ankanamas or 130 sq.yds of Vacant Land with all easementary rights and appurtenant therein.

DHR Value of Rs.35,00,000/-
Field Assistant Value of Rs.35,00,000/-
Market Value of Rs.4,94,000/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరులో వెలసి ఉన్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమాన్ని గ్రామస్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ గణపతి హోమం, స్కంద హోమం, శ్రీ ఇంద్రాక్షి హోమం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతం ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ సామూహిక పొంగళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

Cummins Sales and Service India

Public Notice

This Notice is hereby given that, Cummins India Ltd. (Distribution Business Unit), having its Registered Office at Cummins India Office Campus, Tower A, 5th Floor, Survey No. 21, Balewadi, Pune 411045, and its Distribution Business Unit at Cummins India Office Campus, Tower A, 3rd Floor, Survey No. 21, Balewadi, Pune 411 045 is pleased to announce that effective **16 August, 2024, Srinivasa Sales & Service Private Limited (CIN U51505AP2009PTC062955)** who is an authorized dealer of Cummins India Limited ["Cummins"] to offer Cummins products & after-sales services on a non-exclusive basis in the additional authorized locations as below:

Ananthapur, Annamayya, Chitoor, Kadapa, Kurnool, Nandyal, Sri Potti Srimuli Nellore, Sri Sathya Sai, Tirupati and YSR in the State of Andhra Pradesh.

Registered Office Address of Srinivasa Sales & Service Private Limited:
32-2-6, Dr No 32-9-17,17A, Madhu Malaxmi Complex, Mogulrajpuram, Vijayawada – 520010

New location office details
Address for Kadapa: D.No.1/2112-3,Opp. Narayana English Medium School, Prakash Nagar, Kadapa -516004

Contact person:
- **Mr. M Venugopal**
  Head of Dealership, **Mobile No:** 9866154444
  Email id: hod@srinivasaservices.com
- **Mr. E. U. Atul Krishna**
  Territory Head, **Mobile No:** 8754666628
  Email id: Atul@srinivasaservices.com

With this change, **Srinivasa Sales & Service Pvt. Ltd.** shall be the authorized dealer of Cummins Cummins India Ltd. (Distribution Business Unit) in the above-mentioned authorized locations.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ **M/s. Shriram Finance Ltd.,** Nellore-1 బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన బొగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది శ్రీమతి వల్లూరు కల్పన, భర్త వి.మధుసూదన రెడ్డి, మాగుంట లే-అవుట్, నెల్లూరు సిటీ గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని Kamal Raghava Marine Exports, Rep.by its **Vinuthna Valluru** గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, ఛార్జీలు క్లయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా, స్టోన్‌హౌస్‌పేట సబ్- రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు రూరల్ మండలంలోని, గుండ్లపాళెం గ్రామ పంచాయితీలో చేరిన, గుండ్లపాళెం గ్రామంలోని ప్రస్తుతం నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చేరిన, గుండ్లపాళెం ఏరియాలోని, సర్వే నెం.177/3 రు లో య3.02ట్లున్నూ, సర్వే నెం.177/4 రులో య.013ట్లున్నూ, సర్వే నెం.197/2 రులో య0.72ట్లున్నూ, సర్వే నెం.197/2 రులో య1.00ట్లున్నూ వెరశి య4.87 ట్ల భూమిని యితర హిస్సాయిదారుల భూములతో కలిపి యిండ్ల నివేశనములు గాను లే అవుట్ చేయబడి గుండ్లపాళెం గ్రామ పంచాయితీ వారి వల్ల తే30-06-1980 దిన పి.ఆర్.నెం.10 రు గా అప్రూవ్ కాబడిన ప్లాను దాఖలా సర్వే నెం.197/2 రు లోనికి రాబడిన ప్లాట్లలో నెం.13 రు ప్లాటు విస్తీర్ణం 63.75 అంకణములు లేక 510 చ॥గు॥లు ఖాళీ స్థలమునకు హద్దులు : తూర్పు: నెల్లూరు నుండి ముత్తుకూరు పోవు రోడ్డు, దక్షిణం : గుండ్లపాళెం గ్రామ రోడ్డు, పడమర : నెం.14 రు ప్లాటు స్థలం, ఉత్తరం : నెం.12 రు ప్లాటు స్థలం, ఈ హద్దులలోని 63.75 అంకణములు లేక 510 చ॥గు॥లు ఖాళీ స్థలమున్నూ, యిందుకు సంబంధించిన యావత్తు ఆజ్‌మెంటు హక్కులతోటి.

పేరేపి వేణుగోపాల్, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, టెక్కేమిట్ట, నెల్లూరు-3.
సెల్: **83742 59528**

IN THE COURT OF THE III Addl. DISTRICT JUDGE :: NELLORE

(In the matter of Estate of Minors : Sri **Mohammad Imran,** Son of Late **Mohammad Riyaz,** Indian Muslim aged 15 years & Kum. **Mohammad Sadiya,** daughter of Late **Mohammad Riyaz,** Indian Muslim, aged 14 years)

G.O.P.No. 470 / 2024

Smt. **Shaik Sumera,** Wife of Late **Mohammad Riyaz,** Indian, Muslim, aged about 42 years and residing at Door No.16-11-135, 3rd Street, Haranadhpuram, Nellore City, Sri Potti Sriramulu Nellore District. ... Petitioner

Vs

NIL ... Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరుకు కుమారుడైన **మొహమ్మద్ ఇమ్రాన్** మరియు కుమార్తె అయిన **మొహమ్మద్ సాదియ** గార్లు మైనర్లు అయినందున, మైనర్లకు తమ తండ్రిగారైన **మొహమ్మద్ రియాజ్** గారి తదనంతరం వారసత్వరీత్యా సంక్రమించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో మైనర్లు భాగమును విక్రయించుటకు పర్మిషన్ కోరుతూ మైనర్లుకు తల్లిగారు/గార్డియన్ అయిన **షేక్.సుమేర** (పైపిటిషనరు) పై తెలిపిన కోర్టులో **G.O.P.No. 470/2024** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే04-09-2024దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని పైతెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మా నించబడునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Sri Potti Sriramulu Nellore Registration District, Nellore Registration District, Bujabuja Nellore Sub-Registration, Venkatachalam Mandal, Kakuturu Gram Panchayat area, Chemudugunta Majara Kakutur Village - Land in Survey No.414A/3 under layout Plan - as per Plan Plot bearing No.946 consisting an extent of 33-1/3 ankanams of Vacant site out of it an extent of 16 ankanams 48 Sq. ft., or 133.33 sq. yards., of Vacant site towards Southern side within the following **boundaries : Bounded by:- East :** Site in Plot No.871, **South :** Site in Plot No.946A, **West :** Layout Road, **North :** Remaining site in this Plot, Within the following boundaries an extent of 16 ankanams and 48 Sq. feet or 133.33 Sq. yards of vacant site covered under Plot No.946 in Survey No.414A/3 of Chemudugunta Majara kakuturu Gram Panchayat area, Sri Potti Sriramulu Nellore District with all easement rights.

వి.రజని, ఎం.సి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.